జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి గురువారం 17 ఏప్రిల్ 2025 సంపుటి : 15 సంచిక : 222 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అవసరాలు తీర్చండి




- నేడు మీరు సాయం చేస్తే.. రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటాం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వండి
- అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నాం
- రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయి

**ప్రజాజ్యోతి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నా మని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాష్ట్ర పర్యటనకు - మిగతా3లో



## రెండు రకాల గుర్రాలు.. గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్

- కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తాం
- పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తాం
- ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటం
- ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసు

# ఏపీ రాజ్యసభ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ

### మే 9న పోలింగ్




**ప్రజాజ్యోతి అమరావతి**

ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించను న్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీ లన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

### రాజధానిలో టవర్ల నిర్మాణానికి

# టెండర్ల ఆహ్వానం



**ప్రజాజ్యోతి అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్?వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్టక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది.



# సీఎన్‌జీ ఆటోలపై నిషేధం!

- సీఎన్‌జీ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలు
- సీఎన్‌జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు
- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా ఢిల్లీ సర్కార్ పనిచేస్తోంది
- త్వరలోనే 'ఈవీ పాలసీ 2.0'ను తీసుకురావడానికి సన్నద్ధం

## మే 1 నుంచి 15 బ్యాంకుల విలీనం




- దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మే ఒకటి నుంచి ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనే విధానం అమలు
- తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదన ప్రకారం 11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఒక నోటిఫికేషను విడుదల
- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో ఈ విలీనం నాలుగవ దశ అని తెలుస్తుంది

### రాష్ట్రాలకు పన్నుల వాటాలో

# 50 శాతం ఇవ్వాలి



- రాష్ట్ర పర్యటనలో ఆ సంఘ ప్రతినిధులను కలిసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.
- ఆర్థిక సంఘానికి పార్టీ తరఫున విజ్ఞప్తి చేశాం
- ఒద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా గురించి ప్రస్తావించాం
- ఆర్థిక సంఘంలో డాక్టర్ వైవి రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు

**ప్రజాజ్యోతి విజయవాడ:**

రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘానికి వైఎస్సార్‌సీపీ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర పర్యటనలో ఆ సంఘ ప్రతినిధులను కలిసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన అక్కడే మీడియాతో మాట్లాడారు. పన్నుల వాటా లెక్కకు 2011 జనాభా లెక్కల పరిగణన 1971 తర్వాత పలు రాష్ట్రాలలో జనాభా తగ్గింది. ఇప్పుడు ఆయా రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి పన్నుల వాటాలో ప్రత్యేక బోనస్ కూడా ఇవ్వాలని ఆర్థిక సంఘానికి బుగ్గన నివేదించారు. పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి: 16వ ఆర్థిక సంఘానికి పార్టీ తరపున విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా గురించి ప్రస్తావించాం. 14వ ఆర్థిక సంఘంలో - మిగతా3లో



## వక్ఫ్ చట్టంపై మధ్యంతర ఉత్తర్వులు

- కేంద్రం ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ



## గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చిన్నారులు దుర్మరణం

- బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఘటన
- ఇంట్లో వంట చేస్తూ తల్లి బయటికి వెళ్లిన సమయంలో మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలుడు సంభవించినట్లు ప్రాథమిక విచారణ

# ట్రంప్ ఎఫెక్ట్... మేకిన్ ఇండియాకు లైఫ్


**ముంబై :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్విధిస్తున్న కొత్త సుంకాలతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా కుప్ప కూలే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో ట్రంప్ సుంకాల అమలును మూడు నెలలు వాయిదా వేశారు. అయితే చైనాపై మాత్రం సుంకాలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇదే ఇప్పుడు భారత తయారీ రంగానికి బూస్ట్గా మారింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన కొత్త సుంకాలు (టారిఫ్లు) చైనా ఉత్పత్తులపై భారీగా ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగానికి అనూహ్యమైన అవకాశాలు ఏర్పడుతున్నాయి. చైనాపై అధిక సుంకాలతో పోలిస్తే, భారత్పై సాపేక్షంగా తక్కువ సుంకాలు విధించడం ద్వారా భారత్కు ట్రంప్ ఒక రకంగా గొప్ప రాజకీయ, ఆర్థిక అవకాశాన్ని అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని భారత్సద్వినియోగం చేసుకుంటే, తయారీ రంగంలో చైనాకు గట్టి పోటీ ఇచ్చే స్థాయికి చేరే అవకాశం ఉంది.ఇటీవల ఒకే రోజు మూడు కార్గో విమానాలు భారత్లో తయారైన ఐఫోన్లతో అమెరికాకు బయలుదేరిన వార్త దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. ట్రంప్ కొత్త సుంకాలు అమల్లోకి రాకముందే ఈ ఉత్పత్తులను అమెరికాకు చేర్చేందుకు ఆపిల్ సంస్థ వేగంగా వ్యవహరించింది. గత కొన్ని సంవత్సరాలుగా భారత్లో ఐఫోన్ల తయారీని ఆపిల్ విస్తరిస్తోంది. ప్రస్తుతం, ఆపిల్ ఉత్పత్తిలో 10?15% భారత్లో జరుగుతోంది, మరియు దీనిని 2025 నాటికి 25%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.చైనాపై 104% సుంకాలు విధించిన ట్రంప్, భారత్పై కేవలం 26% సుంకాలు నిర్ణయించారు. దీనివల్ల చైనాలో తయారైన ఐఫోన్లతో పోలిస్తే, భారత్లో ఉత్పత్తి చేసిన ఐఫోన్లు అమెరికా మార్కెట్లో ధర పరంగా గణనీయంగా పోటీదారుగా నిలుస్తాయి. ఒక ఐఫోన్ తయారీ ఖర్చు 450 డాలర్లు అనుకుంటే, చైనాలో ఉత్పత్తి చేస్తే సుంకాలతో కలిపి అమెరికాలో దాని ధర 918 డాలర్లకు చేరుతుంది, అయితే భారత్లో తయారైనది కేవలం 567 డాలర్లకే అందుబాటులో ఉంటుంది. ఈ ధరల వ్యత్యాసం ఆపిల్ను భారత్లో ఉత్పత్తిని విస్తరించేలా ప్రోత్సహిస్తోంది.చైనా?అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరు దేశాలు ఒకరిపై ఒకరు అధిక సుంకాలు విధిస్తూ, వాణిజ్య ఆంక్షలను కఠినతరం చేస్తున్నాయి. ఈ పరిస్థితి చైనా ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లో డిమాండ్ను గణనీయంగా తగ్గిస్తోంది. ఈ ఖాళీని భర్తీ చేయడానికి భారత్ అనువైన గమ్యస్థానంగా మారుతోంది.కరోనా మహమ్మారి తర్వాత, చైనాపై



ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు 'చైనా+1' వ్యూహాన్ని అనుసరించాయి. ఈ వ్యూహంలో భాగంగా, భారత్లో తమ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపాయి. అయితే, ఊహించిన స్థాయిలో ఈ అవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయిందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పుడు, ట్రంప్ సుంకాల విధానం ద్వారా భారత్కు కొత్త అవకాశాలు తలుపులు తెరుస్తోంది. ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్, ఆటోమొబైల్ భాగాలు, మరియు ఇతర తయారీ రంగాల్లో భారత్ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ట్రంప్ సుంకాలు భారత్కు అవకాశాలను తెచ్చిపెట్టినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఎదురవుతాయి. భారత్పై విధించిన 26% సుంకాలు, చైనాతో పోలిస్తే తక్కువైనప్పటికీ, ఇతర ఆసియా దేశాలైన జపాన్(24%) మరియు దక్షిణ కొరియా (25%)తో పోలిస్తే ఇది ఎక్కువే. ఈ సుంకాలు భారత ఎగుమతులపై కొంత ప్రభావం చూపవచ్చు, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆభరణాలు, మరియు ఇంజనీరింగ్ వస్తువుల వంటి రంగాల్లో. అయినప్పటికీ, భారత్కు ప్రస్తుతం ఉన్న సాపేక్ష ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవడానికి కొన్ని కీలక చర్యలు అవసరం.
మౌలిక సదుపాయాల అభివృద్ధి: తయారీ కేంద్రాల స్థాపనకు అనువైన లాజిస్టిక్స్, విద్యుత్ సరఫరా, మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలి.
వ్యాపార సౌలభ్యం: విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు బిజినెస్ ఈజ్ ఆఫ్ డూయింగ్ను మెరుగుపరచడం ద్వారా, అడ్మినిస్ట్రేటివ్ ఆటంకాలను తగ్గించాలి.
ప్రోత్సాహకాల విస్తరణ: ప్రస్తుతం ఉన్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాలను మరింత విస్తరించి, ఎక్కువ రంగాలను చేర్చాలి.
**నైపుణ్య శిక్షణ:** తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు శిక్షణా కార్యక్రమాలను బలోపేతం చేయాలి.
భారత ప్రభుత్వం చొరవ: ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో భారత ప్రభుత్వం చొరవ కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో చైనా+1 వ్యూహంలో భాగంగా వచ్చిన అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన నేపథ్యంలో, ఇప్పుడు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడం, విదేశీ సంస్థలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడం, మరియు దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు అత్యవసరం. అదే సమయంలో, చైనా ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా భారత్ను ఎంచుకునే సంస్థలు, దీర్ఘకాలికంగా ఇక్కడే పెట్టుబడులు పెట్టేలా చూడాలి. ఇందుకోసం, భారత్ తన ఆర్థిక విధానాలలో స్థిరత్వాన్ని కొనసాగించాలి. తద్వారా భారత్ తయారీ రంగంలో కొత్త శకాన్ని ప్రారంభించవచ్చు.

# వక్ఫ్ చట్టంపై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తాం

కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ ప్రారంభించింది. అయితే, వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు నిరాకరించిన ధర్మాసనం.. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేర్చడం, వక్ఫ్ ఆస్తులపై వివాదంపై కలెక్టర్లకు అధికారాలు, కోర్టులు వక్ఫ్గా ప్రకటించిన ఆస్తులను డీ నోటిఫై చేయడం తదితర కీలక నిబంధనలపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ చేస్తూ విచారణను గురువారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణ వాయిదా వేసింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ కన్నా, జస్టిస్ పీవీ సంజయ్కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్తో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది. ఈ వివాదంపై దాఖలైన పలు పిటిషన్లపై రేపు మధ్యంతర తీర్పును ఇవ్వనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతూ.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వక్ఫ్ బోర్డులో తరహాలో ముస్లింలను హిందూ ట్రస్ట్లో భాగం చేయడానికి అనుమతించడానికి సిద్ధంగా ఉన్నారా? అని కేంద్రాన్ని నిలదీసింది. వందల ఏళ్ల నాటి వక్ఫ్ ఆస్తులకు ఇప్పుడు పత్రాలు ఎక్కడి నుంచి



వస్తాయని ప్రశ్నించింది. సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయని పేర్కొంది. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టమని.. ఇది పలుమార్లు దుర్వినియోగమైందని ధర్మాసనం పేర్కొంది. నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు ఉన్నాయని.. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా? అని ప్రశ్నించింది. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా? ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారని.. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్గా ప్రకటించడానికి వీలు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. వక్ఫ్ చట్టంలోని అభ్యంతరాలను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చిన ఆయన.. వక్ఫ్ కొత్త చట్టంలోని అనేక నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం.. కలెక్టర్కు ఇచ్చే అధికారాలను సిబల్ ప్రస్తావించారు. కలెక్టర్ ప్రభుత్వంలో ఒక భాగమని, ఆయన న్యాయమూర్తి పాత్ర పోషిస్తే అది రాజ్యాంగ విరుద్ధమేనన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేర్చే నిబంధనను కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. ముస్లింల హక్కులను కాలరాసేలా పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టారన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతోన్న ఆందోళనల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం బాధకరమని, హింసాత్మక ఘటనలు తమను తీవ్రంగా బాధించాయని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు చేస్తూ.. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. చట్టంపై స్టే విధించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జేపీసీ ద్వారా సంపూర్ణంగా అన్నివర్గాలతో చర్చలు జరిపామని చెప్పారు. వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించిదేనని.. హిందూ ధార్మిక సంస్థలను సైతం ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు.

## రెండు రకాల గుర్రాలు..
# గుజరాత్లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్

**మోడాసా:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత, లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనకు బుధవారంనాడిక్కడ వచ్చిన రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్నారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు.

**రెండు రకాల గుర్రాలు**

పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాల లో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించి నవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్లను రేసులకు, రేసింగ్ హార్స్లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు. "ఈ రెండు రకాల గుర్రాలను సెపరేట్ చేయాలి. జిల్లాలను స్థానికంగానే నడపడం వల్ల అభ్యర్థులకు, ఆర్గనైజేషన్కు మధ్య పటిష్ట బంధం ఉంటుందనే నిశ్చితాభిప్రాయానికి పార్టీ వచ్చింది" అని ఆయన వివరించారు. నాయకులు తన దృష్టికి తెచ్చిన విషయాలను రాహుల్ మరింత వివరిస్తూ, అహ్మదాబాద్ నుంచి సీనియర్ నాయకులు వచ్చి రెండు రోజులు హంగామా చేసి వెళ్లిపోతుంటారని, వాళ్లు వెళ్లిపోగానే జనం కూడా మాయమై పోతుంటారని, దీని వల్ల బూత్లు కూడా గెలుచుకోలేకున్నామని కొందరు చెప్పినట్టు తెలిపారు. మరో అంతర్గత అంశాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. చాలా మంది పార్టీ నేతలకు బీజేపీతో సంబంధాలు ఉన్నాయని తెలుస్తోందని, అలాంటి వారిని గుర్తించి పార్టీకి దూరంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## మే 1 నుంచి 15 బ్యాంకుల విలీనం




**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిస్సా మరియు రాజస్థాన్ రాష్ట్రాలలో దీని ప్రభావం కనిపించనుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మే ఒకటి నుంచి ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనే విధానం అమలులోకి రానుంది. తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదన ప్రకారం 11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఒక నోటిఫికేషన్ను విడుదల చేసింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో ఈ విలీనం నాలుగవ దశ అని తెలుస్తుంది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా రీజినల్ రూరల్ బ్యాంక్ ల సంఖ్య 43 నుండి 28కి తగ్గనుందని తెలుస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో పాటు అనేక ప్రభుత్వ బ్యాంకులతో ఈ బ్యాంకులు అనుబంధంగా ఉన్నాయి. ముఖ్యంగా ఇవి గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం దీని ప్రభావం మొత్తం దేశంలోని 11 రాష్ట్రాలలో కనిపించబోతుంది. ప్రస్తుతం ఈ రాష్ట్రాలలో ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులో ఒకే సంస్థగా త్వరలో విలీనం కానున్నాయి.ఈ విధంగా తాజాగా ప్రభుత్వం ఒక రాష్ట్రం ఒక రీజినల్ రూరల్ బ్యాంకు లక్ష్యాన్ని సాధించవచ్చు.వీటి విలీనం కోసం మే 1, 2025 గా నిర్ణయించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు స్పాన్సర్ చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అలాగే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీనం అయ్యి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మే 1 నుంచి ఏర్పడతాయి. అలాగే ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాలలోని మూడు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఒకే సంస్థగా విలీనం కాబోతున్నాయి.ఉత్తరప్రదేశ్లో ఉన్న బరోడా యూపీ బ్యాంకు, ఆర్య వర్క్ బ్యాంకు, ప్రథమ యుపి గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి ఉత్తరప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ఏర్పడనున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో దీని ప్రధాన కార్యాలయం లక్నోలో ఉంటుందని సమాచారం. అదేవిధంగా బంగీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ మరియు పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్, ఉత్తర్బాంగ్ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంకును పశ్చిమ బెంగాల్లో ఏర్పాటు చేయనున్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చిన్నారులు దుర్మరణం



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు పదేళ్లలోపు చిన్నారులు దుర్మరణం పాలైన ఘటన బీహార్ లోని ముజఫర్పూర్ జిల్లా లో బుధవారం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంట్లో వంట చేస్తూ తల్లి బయటికి వెళ్లిన సమయంలో మంటలు సిలిండర్కు అంటుకుని పేలుడు సంభవించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వివరాల్లోకి వెళ్తే.. ముజఫర్పూర్ జిల్లాలోని బరియార్పూర్ పోలీస్స్టేషన్ పరిధిలోగల రాంపూర్మని గ్రామానికి చెందిన మహిళ ఇంట్లో వంట చేస్తూ మిగతా వంటపాత్రలు కడిగేందుకు బయటికి వెళ్లింది. అదే సమయంలో స్టవ్ మంటలు సిలిండర్కు అంటుకుని పేలిపోయింది. దాంతో ఇంట్లో ఉన్న నలుగురు చిన్నారులు బ్యూటీ కుమారి (8), విపుల్ కుమార్ (5), సృష్టి కుమారి (4), హన్సిక కుమారి (3) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. కాగా ఈ పేలుడు ఘటనలో మరణించిన చిన్నారుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున మొత్తం 16 లక్షలు అందజేయనున్నట్లు ముజఫర్పూర్ జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సీఎన్జీ ఆటోలపై నిషేధం!



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్జీ ఆటోలపై నిషేధం అంటూ జరుగుతున్న ప్రచారంపై ఢిల్లీ రవాణా శాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ స్పష్టత నిచ్చారు. సీఎన్జీ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలను మంత్రి పంకజ్ కుమార్ సింగ్ కొట్టిపారేశారు. సీఎన్జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా ఢిల్లీ సర్కార్ పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఢిల్లీలో ఎలాంటి ఆటోలను తాము నిలిపివేయబోమని ఆయన ప్రకటించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని.. దీనిని దృష్టిలో ఉంచుకుని అక్కడి ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకోబోతుందంటూ వార్తలు వచ్చాయి. త్వరలోనే 'ఈవీ పాలసీ 2.0'ను తీసుకురావడానికి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సీఎన్జీ ఆటోలపై బ్యాన్ విధిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దీంతో రవాణా శాఖ మంత్రి స్పందిస్తూ సీఎన్జీ ఆటోలపై నిషేధం విధించబోమంటూ క్లారిటీ ఇచ్చేశారు.

# అవసరాలు తీర్చండి

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం %-% బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతు న్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని సిఎం అన్నారు. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్,



ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవ డంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది. ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 2028-29 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది. విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపంకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ఇవీ ఆంధ్రప్రదేశ్ అవసరాలు..**

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. 5 పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంబర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

## రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ వైవీ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు చేశారు. ఆ తర్వాత 15వ ఆర్థిక సంఘం డాక్టర్ ఎన్‌కె సింగ్ ఉన్నప్పుడు 41 శాతం ఇచ్చారు. అయితే 42 శాతం సిఫార్సు చేసినా, వాస్తవంగా నిధులు వచ్చే సరికి అందులో 10 శాతం తగ్గుతుంది. అంటే మనకు నికరంగా వచ్చేది 32 శాతమే. ఎందుకంటే కేంద్రం సెస్సులు, సర్‌ఛార్జ్‌ల పేరుతో ఆ వాటాలో కోత పెడుతుంది. అందుకే మా పార్టీ నుంచి ఏం కోరామంటే, పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వమని కోరాము. ఎందుకంటే, రాష్ట్రాలకు అవసరాలు, ఖర్చులు ఉంటాయి అని చెప్పాం. అందుకే కనీసం 50 శాతం ఇస్తే, 40 శాతం నిధులు వస్తాయి కాబట్టి.

**ఆ రాష్ట్రాలకు ప్రత్యేక బోనస్ ఇవ్వాలి:**

రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ధారణకు గతంలో 1971 జనాభా లెక్కలు తీసుకునే వారు. కానీ, ఇప్పుడు 2011 జనాభా లెక్కలు పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే పలు రాష్ట్రాలు అనేక విధానాల ద్వారా జనాభా తగ్గించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు ఇప్పుడు నష్టం జరుగుతోంది. కాబట్టి, కుటుంబ నియంత్రణ బాగా అమలు చేసి, జనాభా తగ్గించుకున్న రాష్ట్రాలకు ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని కోరాం.

**2014-19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు ఎక్కువ:**

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ తర్వాత 14,15 ఆర్థిక సంఘాలు వచ్చాయి. 14వ ఆర్థిక సంఘం సమయంలో టీడీపీ, 15వ ఆర్థిక సంఘం ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉంది. ఒక కఠోర వాస్తవం ఏమిటంటే.. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు దారుణంగా పెరిగాయి. కానీ, గత కొన్నేళ్లుగా ఒక సెక్షన్ ఆఫ్ మీడియా, వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై దారుణంగా దుష్ప్రచారం చేసింది. ఇంకా చేస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత, టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే ఎక్కువ అప్పు చేశారు. అప్పుడే అప్పు శాతం ఎక్కువ. 2019%-%24 మధ్య కోవిడ్ ఉన్నా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అప్పు శాతం తక్కువ. ఆ లెక్కలు కేంద్ర ప్రభుత్వ విభాగాలే తేల్చి చెబుతున్నాయి. అన్నింటికీ పక్కాగా గణాంకాలు ఉన్నాయి. అయినా ఇష్టానుసారం అప్పుల లెక్కలు చెప్పారు. రూ.14 లక్షల కోట్లు అని, రూ.12 లక్షల కోట్లు అని నోటికొచ్చిన అంకెలు చెప్పారు.

**ఇప్పుడు వారంతా ఏమయ్యారు?:**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మంగళవారం అప్పు చేస్తున్నారని, రాష్ట్రం మరో శ్రీలంక అవుతోందని విషం చిమ్మారు. అదే పనిగా దుష్ప్రచారం చేశారు. మరి ఇప్పుడు వారంతా ఏమయ్యారు?. ఇప్పుడు ఈ ప్రభుత్వం అంత కంటే దారుణంగా ఎక్కువ అప్పు చేస్తోంది. పైగా, ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ ఉన్నా, ఒక్క పథకం కూడా ఆపలేదు.

**5 ఏళ్లలో ఏం కడతారు?:**

మనకు అధికారం ఇచ్చింది 5 ఏళ్లకా? అంత కంటే ఎక్కువా?. ఆ సమయంలో ఒక రాజధాని కడతారా? లేక ఒక నగరం కడతారా?. అసలు మనకున్న శక్తి ఎంత?. మన దగ్గర ఒక బైక్, ఒక కారు కొనే డబ్బులు ఉన్నప్పుడు విమానం కొంటానంటే ఎలా? ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తోంది అదే. మరి ఆ అప్పు తిరిగి ఎవరు చెల్లించాలి. మా పార్టీ విధానం అప్పుడైనా, ఇప్పుడైనా ఒక్కటే. సామాన్యులు బాగుండాలి. వారు అభివృద్ధి చెందాలి. వారికి ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలి అని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

## ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

**విజయవాడ :** దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది.పెందుర్తి, సబ్బవరం..ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు

### చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

# ముక్కుసూటితనమే మైనస్సా

**విజయవాడ :** ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు.ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసొడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మి ముందు ఉన్నారు. శ్రీలక్ష్మిపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మిని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్; అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది.అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి.పలువురు అధికారుల



వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి.రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది.గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది.ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో "కవి" పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు. మొత్తంగా ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లలో నెలకొన్న విభేదాలు తాజా బదిలీలు అద్దం పడుతున్నాయి

## సంపాదకీయం

# ఆ రెండు పార్టీల్లో నాయకత్వ సంక్షోభం

డొనాల్డ్ ట్రంప్ తన సుంకాలను ప్రకటించినప్పటి నుండి ప్రపంచం గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటోంది. భయంకరమైన అనిశ్చితిలో మునిగిపోయింది.మెక్సికో వంటి చిన్నదేశాలు సైతం ట్రంప్ ధోరణులను ఎండగడుతూ ఎదురు దాడులకు దిగుతున్నారు. కానీ, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత దేశ నాయకులు మాత్రం నిస్తేజంగా కనిపిస్తున్నారు. తమ రాజకీయ మనుగడ కోసం దగ్గరిదారులు వెతుకుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత వారం తన నియోజక వర్గాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎక్కువగా ఆధ్యాత్మిక పోస్టులను సోషల్ మీడియాలో చేశారు. మహావీర్ జయంతి నాడు, 'భగవాన్ మహావీర్ ఆదర్శాలు నాతో సహా లెక్కలేనన్ని మందికి ఎంతో స్ఫూర్తినిచ్చాయి' అని పోస్ట్ చేశారు. వారణాసి నుండి, ప్రధానమంత్రి హనుమంతుడి జన్మదినం నాడు సంకట్ మోచన్ మందిరాన్ని సందర్శించగలిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ విశ్వనాథుని ఆశీర్వాదాలు తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడానికి తనను ఎలా ప్రేరేపించాయో చెప్పారు. కొత్త వక్ఫ్ చట్టం, ప్రభుత్వం సాధించిన విజయాలు వంటి అంతర్గత అంశాలపై కొన్ని రాజకీయ అంశాలను కూడా ప్రస్తావించినా ప్రపంచాన్ని ఆర్థిక గందరగోళానికి నెట్టివేస్తున్న తన 'మిత్రుడు' ట్రంప్ గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోతున్నారు. ట్రంప్ సుంకాల ప్రభావం గురించి ప్రతిపక్షాలు కోరినా పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సాహసింపలేదు. ఈ గందరగోళం నుండి భారతదేశ ప్రజలకు తగు రక్షణ కల్పిస్తానని ఒక్కసారి కూడా భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. మరోవంక, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 84వ సమావేశంలో పాల్గొంటూ సుదీర్ఘమైన, ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు గాని అందులో కూడా ఈ సుంకాల గురించి ప్రస్తావించలేదు. కులజనాభా గణన, 50 శాతం పరిమితికి మించి దిగువ కులాలకు రిజర్వేషన్లు, దళితులు, ఒబిసిలు, గిరిజనులు నరేంద్ర మోడీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం కారణంగా ఆర్థికంగా ఎదగలేకపోవడం వంటి అంశాలకు పరిమితమయ్యారు. సుంకాలను ప్రస్తావించినా ట్రంప్ తన స్నేహితుడు మోడీని ఎలా నిరాశపరిచాడో ఎగతాళి చేయడానికి పరిమితమయ్యారు. తన సమక్షంలోనే డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే తన ప్రణాళికల గురించి చెబుతున్నా ప్రధాని నిశ్శబ్దంగా కుర్చున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో అటు బిజెపిలో మోడ, ఇటు కాంగ్రెస్‌లో రాహుల్ గాంధీ నాయకత్వాల పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. మరో నాయకత్వం వైపు ఆయా పార్టీ శ్రేణులు చూస్తున్నారు. దానితో వారిద్దరూ దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పట్ల దృష్టి సారించే పరిస్థితులలో లేరని చెప్పవచ్చు. అంతకు ముందే ప్రధాని మోడీ నాగ్‌పూర్ పర్యటన సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి, ఆ సంస్థ నాయకత్వంతో ఏర్పడిన అగాధాన్ని పూడ్చుకునే ప్రయత్నం చేశారనే వార్తలు వచ్చాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి సంస్థాగతంగా బలం పుంజుకుందని, గతంలో మాదిరిగా తమకు ఆర్ఎస్ఎస్ అండదండలు అవసరం లేదని, తమ వ్యవహారాలను తామే చూసుకోగలమని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఒక ఇంటర్వ్యూలో పేర్కొనడం సంఘ్‌పరివార్‌లో కలకలం రేపింది. దాని ప్రభావంతోనే 400 సీట్లతో గెలుస్తామని 'మోడీ గ్యారంటీ'గా చెప్పుకొంటూ ఎంతగా ప్రచారం చేసుకున్నా, 240 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటుకు టిడిపి, జెడి(యు) వంటి పక్షాలపై ఆధార పడాల్సివచ్చింది. ఇక మోడీ సారథ్యంలో బిజెపికి భవిష్యత్ లేదనే అభిప్రాయాలు బలం పుంజుకొని వస్తున్నాయి. ఆ తర్వాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అసంభవం అనుకున్న విజయాలను బిజెపి సాధించడం వెనుక ఆర్ఎస్ఎస్ కార్యకర్తల వ్యూహాత్మక పనితీరే కారణం అని స్పష్టం కావడంతో ఇప్పుడు తమ భవిష్యత్ గురించి బిజెపి నేతలు ఆ సంస్థ వైపు చూడటం ప్రారంభించారు. గతంలో ప్రధాన మంత్రిగా పలు సందర్భాలలో నాగ్‌పూర్ సందర్శించిన మోడీ ఏనాడూ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించే ప్రయత్నం చేయలేదు. అందుకనే 12 ఏళ్ళ తర్వాత ఇపుడు సందర్శించడం, ఈ సందర్భంగా తమ పరిపాలన తీరుపై పలు ప్రశ్నలను ఎదుర్కోవాల్సి రావడంతో ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తున్నది. కొన్ని అంశాలపై గతంలో సైతం ఆర్ఎస్ఎస్- బిజెపిల మధ్య అంతరాలు ఏర్పడినప్పటికీ వాజపేయి హయాంలో పరస్పరం చర్చల ద్వారా అపరిష్కరించుకొనే వారు. నాటి ఆర్ఎస్ఎస్ అధినేత సుదర్శన్ నేరుగా వాజపేయిని కలిసి పరిష్కారం కనుగొనేవారు. ఏనాడూ సుదర్శన్ సూచనలను వాజపేయి పక్కనపెట్టిన ఉదంతాలు లేవు. వాజపేయి తన మంత్రివర్గంలో జస్వంత్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా తీసుకోవాలని రాష్ట్రపతి భవన్ మంత్రుల జాబితాను పంపిన అనంతరం సుదర్శన్ కలిసి ఎన్నికల్లో ఓటమి చెందిన వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు వెడతాయని వారిస్తే, వంటనే ఆ పేరు మార్చారు. కానీ మోడీ తన మొదటి మంత్రివర్గంలో ఎన్నికల్లో ఓటమి చెందిన అరుణ్ జైట్లీ వంటి వారిని ఏకపక్షంగా తీసుకున్నారు. గత 11 ఏళ్ళల్లో ఏనాడూ వ్యక్తిగతంగా ఆర్ఎస్ఎస్ అధినేత డా. మోహన్ భగవత్‌తో కలిసి విధానపర అంశాలపై మోడీ సమాలోచనలు జరిపిన ఉదంతాలు లేవు. అందుకనే నేడు తమ మధ్య అగాధం ఏర్పడినట్లు గ్రహించినట్లు కనిపిస్తున్నది. దేశంలో అన్నిరాజకీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారాయని భావిస్తున్న సమయంలో ఏకైక ప్రజాస్వామ్య పార్టీగా భావిస్తున్న బిజెపిలో సంస్థాగత ఎన్నికలలో ఏర్పడిన ప్రతిష్టంభన ఈ సందర్భంగా మోడీ నాయకత్వంపై నీలినీడలు ప్రసరింపచేస్తున్నాయి. బిజెపి అధ్యక్ష పదవి కాలపరిమితి మూడేళ్లు మాత్రమే. కానీ గత 11 ఏళ్ళల్లో ఇద్దరు మాత్రమే అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడి కాలపరిమితి గత ఏడాది ప్రారంభంలోనే పూర్తయినా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొనే సాహసం చేయలేక పోతున్నారు. 75 సంవత్సరాలకు పదవులను త్యజించాలనే వరవడిని ఏర్పాటు చేసిన మోడీ ఇప్పుడు తానే ఆ పరిస్థితి ఎదుర్కోవాల్సి రావడం ఈ ప్రతిష్టంభనకు మూల కారణంగా కనిపిస్తోంది. కొత్త ప్రధాని విషయం తేలితే గాని, కొత్త అధ్యక్షుడి విషయం తేలదని చెబుతున్నారు. గతంలో బిజెపిలో సంస్థాగత కార్యక్రమాలు నియమబద్ధంగా జరుగుతూ ఉండెడివి. ప్రతి ఏడాది రెండు సార్లు జాతీయ మండలి, మరో రెండు సార్లు జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతూ ఉండెడివి. కానీ ఇప్పుడు మొక్కుబడిగా మాత్రమే జరుగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఇప్పటివరకు బిజెపి పార్లమెంటరీ సమావేశం జరగకపోవడం గమనార్హం. సభ నాయకుడిని ఓ పార్టీ ఎంపిలు ఎన్నుకొని, ప్రభుత్వం ఏర్పాటుకు ఇతర పార్టీల మద్దతు తీసుకోవడం ప్రజాస్వామ్యంలో ఆనవాయితీ. కానీ మొదటిసారిగా, గత ఏడాది మోడీని ఎన్నికల అనంతరం తమ నాయకుడిగా బిజెపి ఎంపిలు కాకుండా ఎన్‌డిఎ ఎంపిలు ఉమ్మడిగా ఎన్నుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రతి బుధవారం జరిగే బిజెపి ఎంపిల సమావేశానికి బదులుగా ఇప్పుడు ఎన్‌డిఎ ఎంపిల సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి ఎంపిల సమావేశాలు జరిపితే ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు కురిపించేందుకు సిద్ధంగా కొందరు పార్టీ ఎంపిలు ఉన్నారనే భయంతోనే ఈ విధంగా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. మోడీ బలమైన నాయకుడిగా అంతర్జాతీయంగా ప్రచారం పొందారు. రాజకీయంగా ఆయన ప్రభుత్వానికి అడ్డు అంటూ లేదు. అయిన ప్పటికీ కీలకమైన సమస్యలపై ఈ ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడం లేదనే విమర్శలు చెలరేగుతున్నాయి. మణిపూర్‌లో రెండేళ్లుగా రావణకాష్టంగా చెలరేగుతున్న హింసాయుత సంఘటనల విషయంలో, ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో మొత్తం పాలనా యంత్రాంగం కేంద్రం కనుసన్నలలో నడుస్తున్నా దాదాపు ప్రతిరోజూ ఉగ్రవాదులతో కాల్పులు జరుగుతూ ఉండటం, ఎప్పుడో సమాధి అయినా ఖలిస్థాన్ తీవ్రవాదం తిరిగి పడగ విప్పడం, ఉత్తరాదిన రైతులలో అసంతృప్తి కొనసాగుతూ ఉండడం.. సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వ సామర్థ్యంపై ప్రశ్నలను తలెత్తే విధంగా చేస్తున్నది. మరోవంక, కాంగ్రెస్‌లో బాధ్యత లేకుండా పెత్తనం చెలాయింప చూస్తే రాహుల్ గాంధీ నాయకత్వం పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయానికి బిజెపి అనుసరించిన ఎత్తుగడల ప్రభావం ఒక కారణమైతే, రాహుల్ బృందం అనుసరించిన అసమర్థ విధానాలు మరో కారణంగా ఆ పార్టీ నేతలు గుర్తిస్తున్నారు.

# దేశాధ్యక్షుడు అయిన తత్వవేత్త



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ (సెప్టెంబర్ 5, 1888 - ఏప్రిల్ 17, 1975) భారత దేశపు మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని పేరెన్నిక గన్న మహా మహోపాధ్యాయుడు. రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారత దేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) నాటి ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు. మహా మేధావిగా, గొప్పవ్యక్తిగా, గొప్ప గ్రంథకర్తగా, తత్వవేత్తగా, ప్రపంచ దేశాల మన్ననను అందుకున్న రాధాకృష్ణన్ భారతీయ మహర్షుల కోవకు చెందిన వారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5- 1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో తమిళ నాడుకు వలస వెళ్లిన తెలుగు దంపతులు అయిన సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరా స్వామి ఒక జమీందారీలో తహసిల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యా భ్యాసము ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచి పోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగు చోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివి తేటలు కలవారాయన. 21 సంవత్సరాలైనా దాటని వయసులో ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ అయ్యారు. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను తెలుసుకుని, మైసూరు విశ్వ విద్యాలయం ఉపకులపతి హెచ్.వి.నంజుండయ్య ఆయనను పిలిపించి ప్రొఫెసర్ గా నియమించారు. ఆయన ఉపన్యాసాలను ఎంతో శ్రద్ధగా వినేవారు విద్యార్థులు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్య పదవి చేపట్టమని, డా. అశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ టాగూర్‌లు కోరారు. దాంతో అతను కలకత్తా వెళ్ళారు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడుగా వున్నప్పుడు అతను 'భారతీయ తత్వశాస్త్రం' అన్న గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంసలందుకున్నది. 1931లో డా. సి.ఆర్.రెడ్డి గారి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్‌గా పనిచేశారు. అప్పట్లో డా. రాధాకృష్ణన్ పిలుపును అనుసరించి ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, హుమయూన్ కబీర్ వంటి మేధావులు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. 1931లోనే రాధాకృష్ణన్ "లీగ్ ఆఫ్ నేషన్స్ 'ఇంటలెక్చ్యుయల్ కో-ఆపరేషన్ కమిటి'" సభ్యులుగా ఎన్నుకోబడినారు. 1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్య మతాల గౌరవ అధ్యాపకునిగా అయినారు. చైనా, అమెరికా దేశాల్లో పర్యటించి పెక్కు ప్రసంగాలు చేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు అయినారు. 1947 ఆగస్టు 14-15తేదీన మధ్య రాత్రి 'స్వాతంత్ర్యోదయం' సందర్భాన రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం సభ్యులను ఎంతో ఉత్తేజపరిచింది. 1949లో భారత దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలి అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఒక కమిటి నియమించింది. దానికి అధ్యక్షుడు డా. రాధాకృష్ణననే. డా.రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952-62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టిన రోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని అతను కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును "ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. రాధాకృష్ణన్ ది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారి వృత్తి చేయ మన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతి లోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ చదువంతా ఉపకార వేతనాల తోనే సాగి పోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో అతను నేలను శుభ్ర పరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగి యిచ్చేవారు. ఆయన దృష్టిలో తత్వము అనేది జీవితాన్ని అర్థం చేసు కోవటానికి ఒక మార్గము, భారతీయ తత్వమును అర్థం చేసు కోవటం అనేది ఒక సాంస్కృతిక చికిత్సగా భావించే వారు. భారతీయ ఆలోచనా దృక్పధాన్ని పాశ్చాత్య పరిభాషలో చెప్పి, అందులో వివేకము, తర్కము ఇమిడి ఉన్నాయని చూపించి, భారతీయ తాత్విక చింతన ఏమాత్రం తక్కువ కాదని నిరూపించారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తాత్విక శాస్త్ర ఉపన్యాసకుడిగా, ఉప ప్రాధ్యాపకుడిగా, ప్రాధ్యాపకుడిగా వివిధ పదవులను అలంకరించారు. 1918 నుండి 1921 వరకు మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రాధ్యాపకుడిగా (ప్రొఫెసర్) పని చేసారు. 1921లో, అప్పటి భారతదేశం లోని కలకత్తా విశ్వ విద్యాలయంలో ముఖ్య తాత్విక పీఠమైన, కింగ్ జార్జ్ 5 చెయిర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్ కు రాధాకృష్ణన్‌ను నియమించారు. 1926 జూన్‌లో బ్రిటనులో జరిగిన విశ్వ విద్యాలయాల కాంగ్రెసులో కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. తరువాత ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డు విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్జాతీయ తాత్విక కాంగ్రెస్‌లో సెప్టెంబర్ 1926లో కూడా కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా పని చేసారు. 1936లో, స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్టర్న్ రిలీజియన్స్ అండ్ ఎథిక్స్ అనే పీఠంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 1952లో భారతదేశ ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించే వరకు కొన సాగారు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా, 1949 నుండి 1952 వరకు రష్యాలో భారత రాయబారిగా పని చేసారు. 1946 నుండి 1950 వరకు పలుమార్లు భారతదేశం తరుపున యునెస్కో సభ్యబృందానికి అధ్యక్షత వహించారు. 1948లో విశ్వ విద్యాలయాల విద్యా కమిషనుకు అధ్యక్షుడిగా భారత ప్రభుత్వంచే నియమింప బడ్డారు. 1948లో యునెస్కో కార్యనిర్వాహక బృందానికి అధ్యక్షుడిగా ఉన్నారు. 1952లో యునెస్కో అధ్యక్షునిగా ఎంపిక అయ్యాడు. 1962లో బ్రిటీషు ఎకాడమీకి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. 1931లో బ్రిటీషు ప్రభుత్వం వారు ఇచ్చే ప్రతిష్ఠాత్మక "సర్" బిరుదు ఆయనను వరించింది. 1954లో మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "భారతరత్న" బిరుదు పొందారు. 1961లో జర్మనీ పుస్తక సదస్సు యొక్క శాంతి బహుమానం పొందారు. 1963 జూన్ 12న బకింగ్ హామ్ ప్యాలెస్ లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, మొదలయిన వాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాలు, డాక్టరేటులు సంపాదించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బెంజమిన్ ఫ్రాంక్లిన్



బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 - ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడొమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉందడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బై ఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చోట్ల అంటువ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలను కున్నాడు. అతని తండ్రి అంగీకరించ లేదు. బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు. రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో-డిప్యూటీ పోస్ట్ మాస్టర్ గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ యొక్క మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయ పడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు. తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776-84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు. ఫ్రాంక్లిన్ సుభాషితాలలో.... మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది.కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడో గాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు... ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

## మహేంద్ర తనయ అఫ్ షోర్ నిర్వాసిత గ్రామాల్లో
# పర్యటించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ..

నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.
ప్రతీ ఒక్క నిర్వాసిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్న ఎమ్మెల్యే.





**మెలియాపుట్టి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్..** మెలియాపుట్టి మండలం,మహేంద్ర తనయ అఫ్ షోర్ నిర్వాసిత గ్రామాలైన సవర చీపురుపల్లి,సవర దాసుపురం,అర్చనాపురం తదితర గ్రామాల్లో జిల్లా మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనలతో ఈరోజు టెక్కలి ఆర్డీఓతో కలిసి పర్యటించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అలాగే ప్రతి ఒక్క నిర్వాశిత కుటుంబానికి కూడా ప్యాకేజీ అందించే విధంగా చర్యలు చెపట్టి అండగా ఉంటామని హామీ ఇచ్చారు అలాగే ఈ అఫ్ షోర్ ప్రాజెక్టు వలన చాలా గ్రామాలకు సాగునీరు,తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు త్వరితగతిన ప్రాజెక్టును పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలియజేశారు కార్యక్రమంలో మెలియాపుట్టి మండల తాహసిల్దార్,ఎంపీడీవో,ఇరిగేషన్ అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కొరసవాడ గ్రామంలో గొర్రెలలో చిటిక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని
# పరిశీలిస్తున్న సహాయ సంచాలకులు..



**పాతపట్నం ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్.** గొర్రెల పెంపకం దారులు ప్రతి ఒక్కరు చిటిక వ్యాధి నివారణ టీకాలు కచ్చితంగా వేయించుకోవాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు చెప్పారు. మండలంలో కొరసవాడ గ్రామంలో జరుగుతున్న చిటిక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన చిటిక వ్యాధిని నివారించుకోవడానికి గొర్రెలలో ప్రతి సంవత్సరం ఈ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఈనెల 11 వ తారీకు నుండి 30 వ తారీఖు వరకు మండలంలో ఉన్న అన్ని గొర్రెలకు చిటిక వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. పాతపట్నం మండలంలో 10,500 టీ కాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 1500 గొర్రెలకు టీకాలు వేసినట్లు చెప్పారు. చిటిక వ్యాధి సోకిన గొర్రె వెంటనే చనిపోతుందని, దానివలన గొర్రెల పెంపకం దారులకు ఆర్థిక నష్టం ఎక్కువగా కలుగుతుందని, అందువలన ప్రభుత్వం చేపడుతున్న ఈ టీకాల కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొరసవాడ పశువైద్యాధికారి డాక్టర్ పి. అనిల్ ,సిబ్బంది చినబాబు గొర్రెల పెంపకం దారులు బతకల లక్ష్మీనారాయణ ,పల్ల నరహరి, గురయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ బియ్యం ఎం డి యు వాహనాల ద్వారా సరఫరా చేయకుండా
## నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని
# పౌరసరఫరాల శాఖ మంత్రికి ఫిర్యాదు



**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం లోని ప్రజలకు ఇంటింటికి రేషన్ బియ్యం ఎం డి యు వాహనాల ద్వారా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం అమరావతి లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. వీరాంజనేయులు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలగొండ గ్రామంలో పేద ప్రజలకు ఇంటింటికి రేషన్ బియ్యం ఎం డి యు వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలని నవంబర్ నెల 2024వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు మండల,జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యను పరిష్కారం చేస్తామని కూడా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు, గుంతకల్లు మండలంలో పనిచేస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ సుబ్బలక్ష్మి రేషన్ బియ్యం సరఫరా చేసే విషయంలో తనిఖీలు చేయకుండా ఎలాంటి చర్యలు తీసుకోకుం డా తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారు, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ వారి పైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కి విన్నవించడం అయినది, అయినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు,దీనివల్ల పేద ప్రజలు వృద్ధులు,వికలాంగు లు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కావున ఇప్పటికైనా తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలందరికీ ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించి ఇందుకు నిర్లక్ష్యం వహించిన టువంటి గుంతకల్లు మండలం సివిల్ సప్లై అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించడం జరిగింది.ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించడ మైనదని యం.వీరాంజనే యులు తెలియజేశారు.

# పిఎండిఎస్ ద్వారా అధిక లాభాలు..






**పాతపట్నం ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్.** ఫ్రీ మాన్సున్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా రైతులు నిరంతర పంట అధిక దిగుబడిని, లాభాలు పొందవచ్చని రైతు సాధికార సంస్థ ఈవీసీటీ విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద అడిషనల్ డీపీఎం ధనుంజయరావు ఆధ్వర్యంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి వాల్ల సొంత పొలంలో పండించిన విత్తనాలను మండలం మొత్తం రైతులతో సమన్వయం అయ్యి విత్తనాలను సేకరించుకుని వాల గ్రామంలో రైతులు వద్ద విత్తనాలు కలుపుకొని పీఎండీఎస్ వేయించడానికి కిట్లు తయారు చేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ఈ విత్తనాలు భూమిలో చల్లడం ద్వారా 365 రోజులు భూమి పచ్చదనంగా ఉండడమే కాక ఆదాయాన్ని ఇచ్చే పలు రకాల పంటలను పండించుకుని రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, భూమిలో కార్బన్, నత్రజని శాతం పెరిగి నేల సారవంతంగా చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులు మొత్తం పీఎండీఎస్ 100% రైతులు అందరూ ద్వారా వేయించాలి అని శ్రీకాకుళం జిల్లా డిపిఎం పూజారి సత్యనారాయణ అన్నారు. ఈ సమావేశంలో ఎంఎంటి ఎల్,ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ కూలీలకు
## మౌలిక వసతులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జి శ్రీరాములు




ప్రజా జ్యోతి తుగ్గలి

తుగ్గలి మండలంలోని మారెళ్ళ గ్రామ సచివాలయంలో ఏపీడి గారికి ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మరియు పనిముట్లు ఇప్పించాలని ఏపీడీ గారికి వినతి పత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జి శ్రీరాములు మరియు వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రంగరాజు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జి శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూలీలకు ఎలాంటి నీడగాని, అన్నం తినడానికి మంచినీళ్లు గాని, ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూడా లేదన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్ల ద్వారా మెడికల్ కిట్‌ను అందేలా చూడాలన్నారు. అదేవిధంగా కొలతలు లేకుండా డబ్బులు ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, రోజు కూలి పెరిగిన ధరలకు అనుగుణంగా రూ. 800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ గాని, టెక్నికల్ అసిస్టెంట్ గాని, ఎంపీడీఓ గాని సందర్శించి కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పని ప్రదేశంలో గ్రామ పంచాయతీ నుండి మంచినీళ్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన



**బద్వేల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మూడవరోజు పోరుమామిళ్ల కేంద్రాధికారి ఎస్ నజీర్ అహ్మద్. అగ్నిమాపక సిబ్బంది వాహనంతో బయలుదేరి టైలర్స్ కాలనీ పోరుమామిళ్ల టౌన్ నందు ప్రజలకు గ్యాస్ మరియు ఎలక్ట్రికల్ అగ్నిమాపక నిరోధక చర్యలు గురించి వివరముగా తెలియజేసి కరపత్రాలు పంచి సిబ్బందితో విన్యాసాలు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఓబుళపతి. కే. సుహాన్ భాష, బి శ్రీనివాసులు, జె. శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## అగతుముడి వారి వివాహ
## మహెూత్సవంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా
## బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు..



**కొత్తూరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండలం కుంటిభద్ర లో అగతముడి వారి వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు .ఆయనతో పాటు కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావుజాన్, కటారి, కార్యకర్తలు పాల్గున్నారు..

## స్వర్ణాంధ్ర 2047
## నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్ష సమావేశం.



**పాతపట్నం ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్.** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టిన స్వర్ణ ఆంధ్ర ఏ2047 కార్యక్రములో చేయవలసిన నియోజిక వర్గ అభివృద్ధి ప్రణాళికా పై సంబందిత సిబ్బంది తో ఎల్.వి.ఎన్ శ్రీధర్ రాజా,ముఖ్యకార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం వారు మండల ప్రజా పరిషత్ , పాతపట్నం కార్యాలయములో సమీక్ష నిర్వహించారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి....

ప్రజా జ్యోతి తుగ్గలి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే పథకాలు రైతులకు అందాలంటే రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి అని ఏవో పవన్ కుమార్ అన్నారు.తుగ్గలి మండలంలో రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య రైతులు కొంతమంది ఇప్పటికే నమోదు పూర్తి చేసుకున్నప్పటికీ మిగిలిన రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సింది ఏవో పవన్ కుమార్ పేర్కొన్నారు.ఏవో మాట్లాడుతూ సొంత భూమి కలిగిన ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇస్తున్నట్టు తెలిపారు.

# కరుణాకర్ రెడ్డి గోబెల్స్ ప్రచారం మానుకోవాలి

**టీటీడీ పై అవాస్తవ ప్రచారం సిగ్గుచేటు**

**కరుణాకర్ రెడ్డి గోశాల వద్దకు వచ్చి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి**

**ఏపీ వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్**



**ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల తిరుపతి దేవస్థానంపై టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అవాస్తవాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని, ఇలాంటి ఫేక్ వార్తలు సృష్టించడం తగదని ఏపీ వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ హితవు పలికారు. బుధవారం తిరుచానూరులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన టీటీడీని భ్రష్టు పట్టించిన ఘనత వైసీపీ కే దక్కుతుందని దుయ్యబట్టారు. టీటీడీకి సంబంధించిన ఎస్వీ గోశాలలో అనారోగ్యంతో పదుల సంఖ్యలో గోవులు మరణిస్తే, కరుణాకర్ రెడ్డి వందలాది గోవులు మరణించాయని గోబెల్స్ ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. నగరి, నిమ్మకూరు, ఒంటిమిట్ట ప్రాంతాలోని గోశాలలో గోవులు లేకపోయినప్పటికీ నిర్వహణ ఖర్చుల పేరుతో 1.78 కోట్లు రూపాయలు స్వాహా చేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టీటీడీ పారదర్శకమైన పాలన అందిస్తుంటే కరుణాకర్ రెడ్డి తన శిష్యుడు హరనాథ్ రెడ్డిని కాపాడడానికి తెర వెనుక అవస్తావాలు ప్రచారం మొదలుపెట్టారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ సతీమణి తిరుమలకు వచ్చిన సమయంలో డిక్లరేషన్ పై సంతకాలు చేసి శ్రీవారిని దర్శించుకున్నారని, వైఎస్ జగన్ ఒక్కసారి కూడా డిక్లరేషన్ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కరుణాకర్ రెడ్డి కూడా క్రైస్తవ మతంకు చెందిన వారని, ఆయన కూడా డిక్లరేషన్ పై సంతకం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణ నుండి తప్పించుకోవడానికి కరుణాకర్ రెడ్డి నాన యాగి చేస్తున్నారని ఆగ్రహించారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు పూనుకున్న కరుణాకర్ రెడ్డి టీటీడీ ఎస్వీ గోశాల వద్దకు వచ్చి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వన్నీయకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కే.జయచంద్ర నాయుడు, బీసీ నేత బాలు పాల్గొన్నారు.

# కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న ఎమ్మెల్యే ఎంజీఆర్...

**ఇకపై నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరిస్తా అన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు**

**ప్రతి బుధవారం నియోజకవర్గంలో కార్యకర్తలతో సమావేశం అవుతానన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గారు.**

**పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం...**





**పాతపట్నం ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వారి కార్యాలయం నందు కార్యకర్తే అధినేత సమావేశం కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెట్టింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉంది. ఇటీవలే కోటి సభ్యత్వలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపద్యంలో కార్యకర్తే అధినేత అని కొనియాడారు. ఈ మేరకు నియోజకవర్గంలో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తానని, వారి యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం అన్ని విభాగాలు కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తాను. ఇటీవలే జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమదైన శైలితో నమోదు చేయించిన నాయకులను సన్మానం చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఐదు మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...



# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, రాజభాషా సమితి బృంద పర్యటన



**ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, రాజభాషా సమితి సభ్యులు డా.కిశోర్ కుమార్, వి.కె.సుదర్శన దేవి విశ్వవిద్యాలయంలో రాజభాష అయినటువంటి హిందీ భాషను కార్యాలయ ఆదేశాలలో ఎంత వరకు అమలు చేస్తూన్నారు అనే అంశంపై పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశం నందు డా.కిశోర్ కుమార్ మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి నందు రాజభాష విభాగం ద్వారా మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అలాగే కార్యాలయంలో రాజభాష హిందీ పని తీరు బాగుంది అని ప్రశంసించారు. అనంతరం వి. కె సుదర్శన దేవి మాట్లాడుతూ హిందీ భాషను మరింతగా విశ్వవిద్యాలయంలో అమలు చేయాలని పలు సూచనలు చేసి, మరింతగా హిందీ భాషను ప్రమోట్ చెయ్యాలని సూచించారు. విశ్వవిద్యాలయం రాజభాషా సమితి ద్వారా హిందీ భాష అమలులో భాగంగా విశ్వవిద్యాలయానికి రాజభాషా నాయక్ పురస్కారం లభించడం విశ్వవిద్యాలయ పనితీరుకు తార్కాణమని వర్ణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్-ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీ నందు కార్యాలయ ప్రశాసనం , విభిన్న విభాగాలలో రాజభాష హిందీలో అన్ని కార్యకాలాపాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ విభాగం అభివృద్ధి కొరకు కొన్ని ఉద్యోగాలు కూడా త్వరలో విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయ అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్లా, పరీక్షా నియంత్రకులు డా.కె.సాంబశివమూర్తి, ప్రొక్టర్ ప్రొ.సి.రంగనాథన్, రాజభాష విభాగం అధ్యక్షులు డా.టి. లతా మంగేష్ సభ్యులు డా.ఎ. చారుకేశ్, డా.వేద ప్రకాష్, డా.పి. బాలాజీ మరియు ఓఎస్డి డా.హరినారాయణ, డిప్యూటీ లైబ్రేరియన్ డా.ఎన్.వసంత్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా మిగిలిన గృహాలను వెంటనే పూర్తి చేయాలి

**డి.ఇ.ఇ. శేఖర్ బాబు**



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్16 ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇళ్ళ నిర్మాణాలపై గృహ నిర్మాణ శాఖ మరియు మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎల్ పి ఓ. అమ్మాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డి.ఇ.ఇ. టి. శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని అన్నారు. ఇప్పటికే విడతల వారిగా నగదు లబ్ధిదారుల ఖాతాలలో జమ అయ్యాయని అసంపూర్తిగా మిగిలిన గృహ లబ్ధిదారుల దగ్గరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు వెళ్లి ఇళ్ళ నిర్మాలను తొందరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, గృహ నిర్మాణ శాఖ ఏ.ఈ. శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ జొన్నకూటి సుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ తరపున కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రికి ఘనస్వాగతం





**ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి నేషనల్ సర్వీస్ స్కీమ్ ద్వారా ఈ రోజు తిరుపతిలోని అంతర్జాతీయ విమానాశ్రయం నందు కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రివర్యులు రక్షా నిఖిల్ కాడ్సే కు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.ఎ.చందులాల్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్ ద్వారా చేస్తున్నటువంటి సామాజిక సేవను కోఆర్డినేటర్ డా.చందూలాల్ వివరించాడు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎన్.ఎస్.ఎస్ ఆదేశాలను అనుసరించి భవిష్యత్తులో జాతీయ సేవా సమితికి మరిన్ని నూతన కార్యక్రమాలను చేస్తూ దేశ సేవలో మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరపున వైస్ ఛాన్సర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎస్.ఎస్ అభివృద్ధి కొరకు విశేష కృషి చేస్తామని తెలియజేస్తూ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## సి.హెచ్.గోపాలరావు స్మారక వాలీబాల్ టోర్నమెంట్.

**విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత.**







**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** మరణించిన ఆర్మడ్ రిజర్వు కానిస్టేబులు స్మారకార్ధం వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించిన ఆర్మడ్ రిజర్వు పోలీసులు విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంలో పని చేసి, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన ఎఆర్ కానిస్టేబులు సి. హెచ్ గోపాలరావు స్మారకార్ధం సహెరీద్యోగులు మరియు ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఏప్రిల్ 16న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంటును విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) పి.సౌమ్యలత మాట్లాడుతూ - విజయనగరం ఆర్మడ్ రిజర్వు పోలీసు విభాగంలో కానిస్టేబుల్గా పని చేసిన సిహెచ్.గోపాల రావు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారని, అతన్ని స్మరించుకొంటూ, ఆయన జ్ఞాపకార్ధంగా వాలీబాల్ టోర్నమెంటును సహెరీద్యోగులు మరియు ఆర్మడ్ రిజర్వు పోలీసు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యపరంగా పోలీసులకు ఏ సమస్య వచ్చినా గోపాలరావు వారికి సహాయపడేవారని గోపాలరావు సేవలను కొనియాడారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో ఉమ్మడి విజయనగరం జిల్లా నుండి విజయనగరం, కొత్తవలస, గంట్యాడ మరియు బలిజిపేట మండలాలకు చెందిన నాలుగు టీం పాల్గొన్నాయి. ప్రధమ స్థానంలో నిలిచే జట్టుకు రూ.12వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.8వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.6వేలు, కన్సోలేషను ప్రైజుగా రూ.4వేలు నగదు బహుమతులను ఇవ్వనున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కె. చౌదరి, ఆర్.ఐలు (అడ్మిన్) ఎన్.గోపాలరావు, శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు సూర్యనారాయణ, రామారావు, మహేష్, ముబారఖ్ ఆలీ, రామకృష్ణ, దివంగత కానిస్టేబుల్ సతీమణి సిహెచ్.శారద మరియు వారి కుటుంబ సభ్యులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దాత సాయంతో నేచురల్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి న్యూస్** గజ్జరం గ్రామంలో మరిచర్ల శ్రీనివాస్ దాతృత్వంతో నేచురల్ మినరల్ వాటర్ ప్లాంట్ గ్రామ సర్పంచ్ గండి రాంబాబు అభ్యర్థన మేరకు మరిచర్ల శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు మరిచర్ల వెంకటేశ్వరావు జ్ఞాపకార్థం సుమారుగా 5 లక్షల రూపాయలు వ్యయం తో చుట్టు ప్రక్కల ప్రాంతంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా ఆరోగ్య ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని పురాతన కాల పద్దతిలో వాటర్ ట్యాంక్ ను నిర్మించడం జరిగింది ఈ వాటర్ ట్యాంక్ రెండు విభాగలుగా విభజించి పై భాగం లేయర్లో 40 %ఎఎ% బ్లాక్ మెటల్, గ్రావెల్ మరియు ఇసుకను సమపాళ్ళలో ఒక్కొక్క యూనిట్ చెప్పున లేయర్ గా వేయడం జరిగింది ఆలా వేసిన వాటిలో గోదావరి నీటితో నింపడం తర్వాత ఆనీరు శుద్ధి చేయబడి పై భాగంలో ఉన్నా రంధ్రాలు ద్వారా క్రింద భాగంలో ట్యాంక్ లోకి ఫిల్టర్ అయ్యి మంచి నీరు రావడం జరుగుతుంది. ఈవిధంగా స్వచ్ఛమైన సహజ సిద్ధంగా ఉన్నా మంచినీటిని త్రాగడం వలనా ప్రజలు మోకాళ్ళు నొప్పులు మరే ఇతరాత్ర ఆరోగ్య సమస్యలా బారిన పడకుండా ఉండవచ్చని నిపుణులు తెలిజేశారు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు విష్యమై గ్రామ పంచాయతీ లో తీర్మానం చేసి తదుపరి గోదావరి పైపు లైన్ నుండి మంచినీరు కనెక్షన్ తీసుకోవడానికి నీటిపారుదల శాఖ డిపార్ట్మెంట్ %రాజు% నూర్జహాన్ మరియు సంబంధిత అధికారులకు, మాకు సహకరించిన గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రజాల ఆరోగ్య ప్రయోజన దృష్ట్యా మరిచర్ల శ్రీనివాస్ చేసిన ఈ మంచి పనికి గ్రామ ప్రజలు, నాయకులు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు

# అట్టహాసంగా ముగిసిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర స్థాయి పదవ ఫాదర్ విన్సెంట్ పెర్రర్ మెమోరియల్ సీనియర్స్ రగ్బీ పురుషులు మరియు మహిళలు పోటీలు అనంతపురం జిల్లా లో నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరిగిన రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చివరిరోజున ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం డిర్ఓ మలోలా,పి.టి.సి. అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) మల్లికార్జున వర్మ,ఆర్. డి.ఒ కేశవనాయుడు మరియు రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామాంజనేయులు మరియు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. రాష్ట్రం లో వివిధ జిల్లాల నుంచి 30 జట్లు పాల్గొన్నాయి. ఉదయం నుంచి హెూరాహెూరీగా సాగిన మ్యాచ్ లో ప్రథమ స్థానంలో నెల్లూరు, రెండవ స్థానంలో కర్నూలు జట్లు నిలిచాయి. రియో ఒలింపిక్స్ లో ప్రవేశపెట్టిన రగ్బీ క్రీడ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది అని చెప్పారు. అతిథులు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి. క్రీడలు వలన నాయకత్వ లక్షణాలు పెంపొంచుకోవచ్చు అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ చిన్నప్పటి నుంచి లక్ష్యం ఏర్పరుచుకుని దాని కోసం నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు. అనంతపురం లో సీనియర్ రగ్బీ పోటీలు నిర్వహించాము. ఈ పోటీలో సీనియర్స్ మహిళా విభాగంలో తూర్పు గోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది, రెండవ స్థానంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నిలిచింది. పురుషులు విభాగంలో నెల్లూరు ప్రథమ స్థానంలో నిలిచింది, రెండవ స్థానంలో కర్నూలు జిల్లా,మూడవ స్థానంలో గుంటూరు జిల్లా నిలిచింది. అనంతరం అతిథులు చేతులు మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు సుధా మోహన్ రెడ్డి, సభ్యులు జానీ శంకర్, సంపత్ కుమార్,శంకర్, శ్రీనివాసులురెడ్డి,జయన్న, రాజశేఖర్,కృష్ణ, నాగేంద్ర నాయక్, కవిత,నిర్మల,భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# సమాజ మార్పుకు నాంది పలికిన కందుకూరి చిరస్మరణీయుడు.

**పాలకొల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి.**

**పాలకొల్లు. ఏప్రియల్ 16. ప్రజాజ్యోతి (కొట్టి రామం )** ఆనాటి సమాజంలో ఉన్న అసమానతలను ,బాల్యవివాహ వ్యవస్థను సాంఘీక దురాచారాలను మత మౌఢ్యాలను నిరసిస్తూ పోరాటాలు జరిపి సమాజ మార్పుకు నాంది పలికిన కందుకూరి వీరేశలింగం పంతులు చిరస్మరణీయుడని పాలకొల్లు ఏ యస్ యన్ యం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరి పేర్కొన్నారు. స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ డిగ్రీ కాలేజి నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం కందుకూరి వీరేశలింగం పంతులు 177 వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. కళాశాల ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరి, తెలుగు శాఖాధిపతి బూసి వెంకటస్వామి వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ ,ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ కె భద్రాచలం ,అకాడమిక్ కో ఆర్డినేటర్ వి యామిని తదితర అధ్యాపకులు కందుకూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు స్త్రీ విద్య, సమాజసేవ,సంఘ సంస్కరణకు అటు పత్రిక రంగాన్ని ఇటు సాహిత్య రంగాన్ని ఎంచుకుని అక్షరాయుధంతో పోరాటం చేసి నవ సమాజ నిర్మాణ సారధిగా నిలిచారన్నారు. ఆనాటి తెలుగు సాహిత్యం లో నాటక రంగానికి ఎనలేని సేవ చేసి ఎన్నో ప్రహసనాలు రచించిన కందుకూరి జన్మదినాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటించటం హర్షణీయమన్నారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డా యం రామకృష్ణ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు ఆధునిక యుగకర్త ,స్ఫూర్తి ప్రధాత అని పేర్కొన్నారు. కందుకూరి సమాజం ఎటువైపు నడిపిస్తే అటువైపు నడిచే వ్యక్తి కాదని సమాజాన్ని తానే నడిపిన శక్తి అని కొనియాడారు సంఘ సంస్కరణ దృక్ఫధంతో తన జీవితాన్ని ,ఆస్తిని ప్రజలపరం చేసిన మహెూన్నత వ్యక్తిత్వం గల కందుకూరి ఆదర్శనీయుడన్నారు. ఆంగ్ల విభాగాధిపతి యన్ వి డి దినకర్, అర్ధశాస్త్ర విభాగాధిపతి చెట్టి ఉషారాణి, అధ్యాపకులు వి విజయలక్ష్మి, శ్రీనివాసరావు, మన్మధరావు, దుర్గేశ్వరి,రవికుమార్ ,ఆశాజ్యోతి, పార్ధసారధి, వంశీ, శ్రీదేవి తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# వృతి నైపుణ్యంలో మహిళలు రాణించి ఆర్థికంగా బలపడాలి.

**ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి**

మహిళలు వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో రాణించి, ఆర్థికంగా బలపడాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి లోని ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ (ఈ సి ఎల్) శ్రీకాళహస్తి పైప్స్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన బ్యూటీషియన్ కోర్సు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంస్థ సమాజం పట్ల సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈసిఎల్ సంస్థ వారు తమ పరిసర ప్రాంతాల్లోని మహిళలకు వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేటి మహిళలు విద్యతో పాటు స్వయం సమృద్ధి మరియు ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. అందులో భాగంగా మహిళలు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు వంటివి నేర్చుకోవాలని అన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తారని అన్నారు. ప్రస్తుతం బ్యూటీషియన్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డిజిటల్ మీడియా ద్వారా మనం చేసే ఉత్పత్తులను విరివిగా ప్రచారం చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే వారి పిల్లలను మంచి విద్యతో పెంచి, మంచి రేపటి కోసం వారిని శక్తివంతం చేసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి మహిళా ఖచ్చితంగా డిగ్రీ వరకైనా చదువుకోవాలని అన్నారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు వంటి వాటిలో మహిళలకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. పారిశ్రామిక వినియోగం కోసం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నుండి నీటిని తీసుకుంటున్నామని అన్నారు. దీని వలన ఈ ప్రాంతంలో భూగర్భ జల స్థాయిని పెంచడానికి, రైతుల వ్యవసాయానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. కంపెనీ జనరల్ మేనేజర్ దొరైరాజ్ మాట్లాడుతూ, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో జీవనోపాధిని, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కంపెనీ ఎదుగుదలతో పాటు ప్రజల ఎదుగుదల ముఖ్యం అనే ఒక నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ నుండి కంపెనీ తీసుకుంటున్న మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ పరిశీలించారు. తిరుపతి నుండి నీరు ఎలా వస్తున్నాయి, వాటిని తిరిగి ఇక్కడ ఎలా శుద్ధి చేస్తున్నారు చేస్తున్నారు, ఏ ఏ విభాగాలకు నీటిని ఎలా వినియోగిస్తున్నారు అనే విషయాలను విపులంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేసి, కంపెనీ ఆవరణంలో కమిషనర్ ఎన్.మౌర్య ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి ఓ ఓ రాజీవ్ ప్రకాశ్, మహిళలు పాల్గొన్నారు.




## రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్..



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** స్థానిక ఎస్.కోట రవీంద్ర భారతీ పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్ వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన పి మధుబాల మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దే దిశగా కృషి చేయాలని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలోని ఆత్మవిశ్వాసం పెరిగి వారికి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.నీలిమ మాట్లాడుతూ చిన్నారులలో ని సృజనాత్మక శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి తోడ్పడే విధంగా ఈ విద్యా విధానం అమలు చేయడం ద్వారా వారి భావి జీవితానికి మెరుగులు దిద్దడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమములో నార్త్ ఆంధ్రా జోనల్ ఇంచార్జ్ వెంకటేష్,సీ జీ యం.వసంత,జీ యం.కె. రమ్య,చిన్నారులు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారులు చేసిన పలు నృత్యాలు అందరినీ అలరించాయి.

## అర్జీలను త్వరిత గతిన పరిష్కరించండి బొజ్జల సుధీర్ రెడ్డి





**ఏప్రిల్ 16,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీకాళహస్తిలోని పిఆర్ గెస్ట్ హౌస్ నందు కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఉద్దేశంతో వినతులను స్వీకరించడం జరుగుతొందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను వారి సంతృప్తి పడే విధంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం




**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్16, ప్రజాజ్యోతి న్యూస్** షెడ్యూల్ కులాలు వారు ఆర్థికంగా బలపడాలని ఉద్దేశంతోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయా వృత్తుల వారికి సబ్సిడీ ద్వారా లభించే ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి సోపాన రుణాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు మే 20వ తేదీ వరకు గడువు ఉన్నందున అర్హత ఉన్న అభ్యర్థులు వాటికి సంబంధించిన పత్రాలతో ఆన్లైన్ లో నమోదు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాళ్లపూడి ఎంపీడీవో టి.బి.వి.రమణ తెలిపారు

## టీటీడీ గోశాలపై భూమున కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారు: పులివర్తి నాని



**ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** టిటిడి గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి అతని అనుచరులు పెద్ద ఎత్తున అసత్య ఆరోపణలు చేస్తున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దుయ్యబట్టారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో పులువర్తి నాని మాట్లాడుతూ గోవుని గోవిందుని రాజకీయానికి వాడినవాడు ఎవ్వడూ బాగుపడలేదు అని ఆగ్రహించారు. కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్నప్పుడు ఎన్ని దారుణాలు, అవకతవకలు జరిగాయో ప్రతి ఒక్కరికి తెలుసు అని అన్నారు. కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్నప్పుడు పురుగులు పట్టిన పశువుల దాన , కాలం చెల్లిన మందులను వాడారు అని నాచు పట్టిన నీటిని గోవులకు అందించి వాటి చావుకు కారణమయ్యారు అని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వంలో చంద్రగిరిలో జరిగిన లోకల్ బాడీ ఎన్నికల సమయంలో పవిత్రమైన తిరుమల లడ్డూలను పంపిణీ చేస్తే కరుణాకర్ రెడ్డి నోరు మెదపలేదు అని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి సతీమణి హిందూ సాంప్రదాయాన్ని పాటిస్తూ టీటీడీకి డిక్లరేషన్ ఇచ్చి ముక్కులు తీర్చుకున్నారు అని గుర్తు చేశారు. నువ్వు టీటీడీ చైర్మన్ గా ఉన్నప్పుడే మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా డిక్లరేషన్ ఇచ్చారా అని నిలదీశారు. మీరు గోశాలలో చేసిన అక్రమాలు, అన్యాయాలపై సాక్షాలు మా దగ్గర ఉన్నాయి అని మీ హయాంలో తప్పులు జరగలేదని నువ్వు నిరూపించగలవా అని సవాల్ విసిరారు . ఈ మీడియా సమావేశంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతరను

# సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చు భక్తులకు తగినన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి: తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు**



**ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** మే 6 తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను సాంప్రదాయ బద్దంగా నిర్వహించేలా సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర కు అధిక స%శీ%ఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉన్నదున ఎలాంటి అసౌకర్యం, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారికి మంచి అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీ ఓ నంబర్ 9 మేరకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ముగింపు రోజులలో భక్తుల రద్దీ ని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా, తోపులాటలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖుల పర్యటనల వలన దర్శన కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా తగినట్లు దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. తిరుపతి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ మే 6వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సంబందిత అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకార్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సందర్భంగా భక్తులకు త్రాగు నీటి వసతి, తగినన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ .. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తగినన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.

### గంగమ్మ జాతర ఉత్సవములు వివరాలు

మే 6 మంగళవారం చాటింపు, 7 వ తేదీ బుధవారం బైరాగి వేష%శీ%, 8 వ తేది గురువారం బండ వేష%శీ%, 9వ తేది శుక్రవారం తోటి వేష%శీ%, 10 వ తేది శనివారం దొర వేశ%శీ%, 11 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 12 వ తేది సోమవారం సున్నపు కుండలు, 13 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, మే 14 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు తగినట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, అడిషనల్ ఎస్.పి లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ ఈ ఓ జయకుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి వెంకట కృష్ణా రెడ్డి, జిల్లా అగ్ని మాపక అధికారి రామయ్య, సెట్విన్ సి ఈ ఓ మోహన్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫిసర్ యువ అన్వేష్ , విద్యుత్ శాఖ ఈ ఈ చంద్ర శేఖర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు

# చిన్న కొత్త గొల్లపాలెంలో సిసి రోడ్లు నిర్మాణం..

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**

**ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా నిధులు మంజూరు..**



**బాపట్ల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** చినగంజాం మండలం చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో 3.67కోట్లతో సిసి రోడ్లు నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు.

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. ఈనెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించిన నేపథ్యంలో ఆ గ్రామంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీఎంకి ప్రజలిచ్చిన అర్జీలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శరవేగంగా సర్వే పూర్తి చేసి, పంచాయితీలో తీర్మానాల అనంతరం సిసి రోడ్లు మంజూరు చేశామన్నారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మించాలని పిఆర్ ఈఇని ఆదేశించారు. 17 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని త్వరగా నిర్మించాలన్నారు. మూడు గృహాలకు నాలుగు రోజుల క్రితమే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ఆరు సబ్ స్టేషన్లు కావాలని ప్రజల నుంచి వినతులు వచ్చాయని, వాటికి భూమి గుర్తించాలన్నారు. 28 గ్యాస్ కనెక్షన్లు కావాలని వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే మంజూరు చేయాలన్నారు. 304 గృహాలు ఉండగా వాటన్నింటికీ జలజీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఆ కుటుంబాలన్నింటికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్తు సౌకర్య కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని 91 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని, వాటిని తక్షణమే పరిశీలించి వేగంగా మంజూరు చేయాలన్నారు. 304 గృహాలకు ఎస్ఎఫ్ఎల్ ద్వారా అంతర్జాలం(ఇంటర్నెట్) సౌకర్యం కల్పించాలన్నారు. చెత్త సంపద కేంద్రానికి రెండు సెంట్ల భూమి కేటాయించి, ఉపాధి హామీ పథకం నిధులతో షెడ్ నిర్మించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఆ గ్రామంలో రెండు బంగారు కుటుంబాలను గుర్తించామని, మార్గదర్శిల ద్వారా ఆ కుటుంబాలకు చేయూతనందిస్తామన్నారు. స్వయం ఉపాధి పథకం కింద ఆరు కుటుంబాలకు బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామని, వారంలో లబ్ధిదారులకు యూనిట్లు అందుతాయన్నారు. మరో ఆరుగురికి స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లను మంజూరు చేయాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వాలని ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చాయని, అర్హులైన వారందరికీ త్వరలోనే పింఛన్లు వస్తాయన్నారు. అంబేద్కర్ సామాజిక భవనాలు కావాలని మార్టూరు, చినగంజాం, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల నుంచి అర్జీదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రాల ద్వారా కోరినట్లు చెప్పారు. అంబేద్కర్ సామాజిక భవనాల కోసం అవసరమైన భూమిని రెండు రోజుల్లో గుర్తించాలని ఆర్డీఓ లను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో కె శ్రీనివాసరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగకరం...

**ముదునూరి...**

**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ముదునూరి...**




**కాకినాడ జిల్లా ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వైసీపీ నేత,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో బుధవారం జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిశ ముదునూరి మురళి కృష్ణంరాజు హాజరై విజేత బహుమతులు ప్రదానం చేసారు.ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 26 టీమ్స్ తలపడగా మొదటి విజేతగా నిలిచిన సామర్లకోట టీంను అభినందించి గోల్డ్ మెడల్,షీల్డ్, మరియు 15000 రూపాయలు చెక్కును అందచేశారు.ద్వితీయ బహుమతి ఏలేశ్వరం టీంకి 10000 రూపాయలు సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, తృతీయ బహుమతి ధర్మవరం టీంకి 5000 రూపాయలు వూభా కృపావరం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుధ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు,జువ్వల దొరబాబు,యాళ్ల యేసు, జువ్వల ముసలయ్య,దడాల అప్పన్నబాబు,వెంటిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రెలిగ్గడ్డ పనులకు తాత్కాలిక మరమ్మతులు

**ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో మంజూరైన నిధులు**

**రూ. 14.40 లక్షలతో మరమ్మత్తు పనులు**

**శాశ్వత పనులకు సమయం పట్టడంతో ప్రస్తుతం తాత్కాలికంగా సాగునీరు అందించే దిశగా చర్యలు**

**సర్పంచ్ తమ్మినైన మణెమ్మ**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతులు సాగునీరు అందక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ మేరకు పొందూరు మండలం తాడివలస సర్పంచ్ తమ్మినైన మణెమ్మ రైతుల సమస్యలను ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ దృష్టికి వెళ్లారు. దీంతో ఆయా రెల్లిగడ్డ పనులను శాశ్వతంగా పూర్తి చేసేందుకు చాలా సమయం పడుతుడటంతో తాత్కాలికంగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ మేరకు మండలం తాడివలస,పైడి జోగిపేట గ్రామాల వద్ద రెల్లిగడ్డ తాత్కాలిక మరమ్మత్తు పనుల కొరకు రూ. 14.40 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ పనులు అతి త్వరలోనే ప్రారంభం కానున్నాయని స్థానిక సర్పంచ్ మణెమ్మ తెలిపారు. ఎమ్మెల్యే రవికుమార్ రైతుల పక్షపాతి అని చెప్పేందుకు ఇది ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ఆమదాలవలస నియోజకవర్గం లో ప్రతీ ఒక్క సెంటు భూమికి సాగునీరు అందించేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు.దీంతో ప్రస్తుతం రెల్లిగడ్డ తాత్కాలిక పనులతో రైతులకు సాగునీరు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం తో స్థానిక ఎమ్మెల్యే కు , సర్పంచ్ కు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**


అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పొందూరు అగ్నిమాపక సిబ్బంది స్థానిక పెట్రోల్ బంకు లు, ఆఫీస్ , స్కూళ్ల వద్ద కరపత్రాలను పంపిణీ చేస్తూ అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు,గ్యాస్ ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. అనంతరం లో లు గు కేజీబీవి నందు విద్యార్థినులు తోటి విద్యార్థులు ఎవరైనా చెరువులో కానీ నీటి తేటలలో కానీ పడితే వారిని ఎలా రక్షించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం సి. ఓ.టు డి.సి.పి ఎక్సస్టింగర్లను ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ రామకృష్ణ , బి ధర్నా రావు , సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్స్ ఎన్నికలు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** గుంటూరు పట్టణం రెవెన్యూ కళ్యాణ మండలంలో ఆంధ్ర రాష్ట్ర ప్రొహిబిషన్ , ఎక్సైజ్ కానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధికారిగా వి. అరుణ కుమారి, డి పీ ఈ ఓ గుంటూరు, సహాయ ఎన్నికల అధికారులుగా గుంటూరు పి అండ్ ఈ. ఐ లు బీ లత, శ్రీనివాసు మూర్తి వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా జీవి రమణారావు, జనరల్ సెక్రెటరీగా విష్ణువర్ధన్ రెడ్డి ట్రెజరర్ గా పి చెన్నారావు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు. జీవి రమణా రావు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి. ఈయన ఎన్నిక.పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## నారాయణ డిగ్రీ కాలేజ్ నిర్మాణానికి భూమి పూజలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..



**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని పాత గుంతకల్లు అంకాలమ్మ గుడి వీధిలో టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ సంబంధించిన స్థలంలో నారాయణ నూతన డిగ్రీ కళాశాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమంలో గడ్డపారుతో తవ్వి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతలంపల్లి ధనుంజయ, చింతలంపల్లి విజయ్, టిడిపి వాల్మీకి సాధికార జిల్లా అధ్యక్షులు న్యాయవాది ప్రతాప్ నాయుడు,గుమ్మనూరు వెంకటేష్, కౌన్సిలర్ ఉడదాల ప్రభాకర్, గుడ్ ఫిటింగ్ అంజి, నందిశ్వర్,గుజిరి ఖాజా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వరి ఉత్పత్తిలో తెలంగాణ టాప్

# 50 లక్షల టన్నుల బియ్యం మిగులు

**హైదరాబాద్ :** ఈ ఏడాది దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సంవత్సరం దాదాపు 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగిందని, ఇది ఒక రికార్డు అని ఆయన తెలిపారు. ఈ ఘనతకు రైతుల కృషి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, ప్రకృతి సహకారం, కొత్త వరి రకాలు అందుబాటులో ఉండటం కారణమని చెప్పారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం, కేంద్ర నిల్వల కోసం 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించిన తర్వాత కూడా, రాష్ట్రంలో ఇంకా 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మిగులు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఈ మిగులు ధాన్యాన్ని మార్కెట్ చేయడానికి అన్వేషణలో భాగంగా, ఆగ్నేయ ఆసియాలోని ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడానికి ఆ దేశ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన ఎంటియు-1010 మరియు ఐఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని, వీటికి ఫిలిప్పీన్స్‌లో అధిక డిమాండ్ ఉందని ఆయన తెలిపారు.వరి సాగులో ఇటీవల రైతులు ఆదరిస్తున్న నేరుగా విత్తే పద్ధతి, రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం, తక్కువ రసాయనాలు



కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ఆధునిక బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని, ఆ దేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్‌గా గుర్తించి చర్యలు తీసుకుంటే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతిదారులకు సరఫరా చేస్తే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయి తే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# నేతలకు రేవంత్ ఫుల్ క్లాస్

# పార్టీలో క్రమశిక్షణపై దృష్టి

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణ చుట్టూ కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. పార్టీలో అంతర్గత చర్చలపై కొందరు నేతలు బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు. అధిష్టానానికే వార్నింగ్ ఇస్తున్నారు. చేసులో తనకు పోటీగా ఉన్న సహచర ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రకటనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితీవ్రంగా స్పందించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ లో సీఎల్పీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇందులో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి సీఎం క్లాస్ పీకారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ చర్చలు ఊపందుకున్న నేపథ్యంలో, కొందరు నాయకులు మంత్రి పదవుల కేటాయింపుపై బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కొందరు నాయకులను మంత్రులుగా ప్రకటిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం సీఎల్పీ సమావేశంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి చర్యలు పార్టీలో గందరగోళాన్ని సృష్టిస్తాయని, నాయకులందరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని రేవంత్‌రెడ్డి హెచ్చరించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన నిర్ణయాలు కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. మంత్రి పదవుల ఎంపికలో హైకమాండ్ ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఎవరిని మంత్రులుగా నియమించాలనే విషయంలో హైకమాండ్ సూచనల మేరకు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అందరూ ఈ నిర్ణయాన్ని గౌరవించాలని రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి వంటి నాయకులకు స్పష్టమైన సందేశంగా భావిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణ చుట్టూ జరుగుతున్న చర్చలు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకుల వ్యాఖ్యలు పార్టీ ఐక్యతను దెబ్బతీసే అవకాశం ఉందని రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ




సమావేశంలో, అనవసరమైన ప్రకటనలు, ఊహాగానాలు నాయకులు ఆపాలని, పార్టీలో క్రమశిక్షణ కాపాడాలని ఆయన సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం, పార్టీ ఇమేజ్‌ను కాపాడటం అందరి బాధ్యత అని రేవంత్ రెడ్డి నొక్కి చెప్పినట్లు తెలుస్తోంది.సీఎల్పీ సమావేశంలో మంత్రివర్గ విస్తరణతోపాటు, పార్టీలో అంతర్గత విభేదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడం, పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా, అందరూ ఒక్కతాటిపై ఉండి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో సహకరించాలని కోరినట్లు తెలుస్తోంది.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణను నొక్కి చెప్పే ప్రయత్నంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ సమయంలో నాయకుల మధ్య అసంతృప్తి, వర్గ పోరు తలెత్తే అవకాశం ఉందని, దీనిని నియంత్రించేందుకు రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అంటున్నారు. హైకమాండ్ నిర్ణయాలను గౌరవించడం ద్వారా పార్టీ ఐక్యతను కాపాడాలని భావిస్తున్నారని, ఈ సందేశం చామల కిరణ్ కుమార్ రెడ్డితోపాటు ఇతర నాయకులకు కూడా గట్టిగా చేరిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రేషన్ కార్డ్ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి

**నల్గొండ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అర్హత గల వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తొలుత గ్రామ సభల్లోనూ, ఆ తర్వాత మీ సేవా కేంద్రాల ద్వారా తెలుపు రంగు రేషన్ కార్డు కోసం లక్షలాది మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. కానీ దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా దాని స్టేటస్ మాత్రం తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమకు తెలుపు రంగు కార్డు ఈ ప్రభుత్వంలోనైనా వస్తుందా? రాదా? అన్న అనుమానంతో ప్రజలు ఉన్నారు. సంక్షేమ పథకాలు దక్కాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం కావడంతో వీటికి తెలంగాణ వ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఏర్పడింది. గత పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో లబ్ధిదారుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. అందిన సమాచారం మేరకు ఆరు లక్షల మందికి పైగానే తెలుపు రంగు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. తెలుపు రంగు రేషన్ కార్డు వస్తే విద్య, వైద్యం విషయాల్లో నిర్భయంగా ఉండటమే కాకుండా ఉచిత విద్యుత్తు పాటు ఐదు వందల రూపాయలకే



గ్యాస్ సిలిండర్ కూడా లభిస్తుందని ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. తమ రేషన్ కార్డుల పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రజలు తిరిగి మీ సేవా కేంద్రాల వద్ద క్యూకడుతున్నారు. కానీ వారి నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు అయితే రేషన్ కార్డు స్టేటస్ ను తెలుసుకోవడానికి ప్రభుత్వం సులువైన పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇంట్లో ఉండే రేషన్ కార్డు స్టేటస్ ను తెలుసుకునే వీలుంది. ఫోన్ ద్వారానే స్టేటస్ ను తెలుసుకునే వీలుంది. ఫోన్ లో తెలంగాణ ఫుడ్ సెక్యూరిటీ అధికారిక వెబ్ సైట్ ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. స్క్రీన్ మీద కనిపించే రేషన్ కార్డు ఆప్షన్ పై క్లిక్ చేసిన వెంటనే అనేక ఆప్షన్లు కనిపిస్తాయి. అందులో ఈబాఅ ంజూజూశ్రీతిఇజీబితినీని ూవజీతీఇష్ట్ర చేస్తే మీ రేషన్ కార్డు స్టేటస్ తెలుస్తుంది. మీ సేవా అప్లికేషన్ నసెర్చ్ విండో ఓపన్ అవుతుంది. అందులో ముందుగా మీ జిల్లాను సెలెక్ట్ చేసుకుని మీ సేవా బాక్స్ పై అప్లికేషన్ నెంబర్ టైప్ చేసి క్లిక్ చేస్తే మీరు చేసిన దరఖాస్తు పరిశీలనలో ఉందా? లేదా రిజెక్ట్ అయిందా? అన్నది తెలుసుకోవచ్చు.

## వక్ఫ్ బోర్డ్ ఆస్తులను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడితే చూస్తూ ఊరుకోం : డివైఎఫ్ఐ




**బద్వేల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు రద్దుచేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలి. డివైఎఫ్ఐ. వక్ఫ్ బోర్డు సవర్ణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని వక్స్ బోర్డ్ ఆస్తులు కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తుందని అలా చేస్తే చూస్తూ ఊరుకోమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ లు తెలియజేశారు. బుధవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ లు మాట్లాడుతూ.... ఈనెల 5 అర్ధరాత్రి వక్స్ సవరణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారని వారన్నారు ముస్లిం మైనార్టీలపై భౌతిక దాడులు చేస్తుంటే వాటిని ఖండించకుండా ప్రేక్షక పాత్ర పోషించడం సరైన కాదన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ముస్లింలకు న్యాయం చేస్తానని మాయమాటలు చెబుతున్నారని ఈ చట్టం ముస్లింలకు నష్టమే తప్ప లాభం లేదని వారు అన్నారు. వక్స్ బోర్డ్ ఆస్తులను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టినందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని పైగా ముస్లింలపై కపట ప్రేమ చూపుతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో వక్స్ బోర్డు ఆస్తులు పై వ్యతిరేక తీర్మానం చర్చించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని అలా పంపకపోతే కూటమి ప్రభుత్వం చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వారు తెలిపారు. ఎన్నికల ముందు ముస్లింలకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి హామీని పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వానికి తొత్తులుగా రాష్ట్ర ఎంపీలు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఈ రాష్ట్ర ఎంపీలు వక్స్ బోర్డు ఆస్తులు కాపాడుకుండా కేంద్ర ప్రభుత్వానికి సపోర్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అవసరమైతే తమ ఎంపీలు చేత ముస్లిం మైనార్టీలకు అనుకూలంగా వక్స్ బోర్డు ఆస్తులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో మైనార్టీల అందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు పి యువరాజ్ ఎస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**హుస్నాబాద్ :** అనంతర విశాల సహకార పరపతి సంఘం లి. సైదాపూర్ మండలం ఆధ్వర్యంలో సైదాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం మండల అధ్యక్షుడు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ఒకటో తేదీ పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాం. ఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇస్తున్నాం. గత పంట కు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు లేవు ఎవరికైనా పేమెంట్ కాకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురండి ఇప్పుడు కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం. ఎవరు బయట అమ్ముకోవద్దు అవే వడ్లు సన్న బియ్యం రూపంలో మనకు వస్తున్నాయి. దేశంలోనే మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం రైతులకు రుణమాఫీ పూర్తి చేశాం. 168 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఈ మండలానికి వచ్చాయి గురుకుల పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది. ధాన్యం కొనుగోలు లో ఎక్కడ అదనపు తూకం ఉండదు రైతులకు ఏ కష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నాం సన్న బియ్యం పంపిణీ అద్భుతంగా జరిగింది. మా పైసలతో అంటున్న కేంద్ర ప్రభుత్వం మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు సన్న బియ్యం మీ ఇళ్లలోకి వచ్చి భోజనం చేస్తా. నీళ్ల కొరత ఉంటే చెప్పండి ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాం రెవెన్యూ పరమైన భూపంచాయతీ ఉండద్దు భూమి అంటే ఆత్మగౌరవం అలాంటి పంచాయతీ లు ఇక ఉండదు ఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నాం దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చాం. బీసీ కుల గణన చేశాం రిజర్వేషన్ల పెంపు చట్టం తెచ్చాం. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది ఇందులో రాజకీయ జోక్యం ఉండదు ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మొదటి దశలో 3500 నియోజకవర్గంలో ఉంటుంది.

## రేవంత్ సర్కారును పడగొట్టేటందుకు సుపారి.?

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్ లో కొత్త దుమారం హాట్ టాపిక్ గా దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలు కొత్త కామెంట్స్ పై మంత్రుల ఆగ్రహం ఆ మాటల వెనుక కేసీఆర్ ఉన్నారని విమర్శలు, ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్?గా మారాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంపైనా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు డబ్బుల అంశాన్ని ఎవరూ ప్రస్తావించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రం వ్యాపారులు డబ్బులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కుట్ర జరుగుతోందా? అన్న చర్చ మొదలైంది.

అప్పుడు జాతర ఇప్పుడు పాతర,

ఫిరాయింపులను ప్రోత్సహించటంలో కేసీఆర్?కు ఘన చరిత్రే ఉంది. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపీలను ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి పెట్టి ఏదో ఒక రూపంలో బీఆర్ఎస్?లోకి లాక్కున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. తాము అధికారంలో ఉన్నపుడు ఎలాంటి పనులుచేసినా చట్టబద్ధమే, అంతా న్యాయబద్దంగా చేసినట్లేనని, అదేపనిని తాము ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పార్టీ చేస్తే రాజ్యాంగవిరుద్ధం, చట్టవ్యతిరేకం, ప్రజాస్వామ్యానికి పాతర అనే విషయాలు గుర్తుకొస్తాయనే విమర్శలున్నాయి. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమ పార్టీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేరినప్పుడు జాతర చేసుకున్న గులాబీ నేతలు.. ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పాతరంటూ గగ్గోలు పెడుతుండటం గమనార్హం.

**ఎమ్మెల్యేలను కొంటరా:**

కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారన్న ఆరోపణలు కాంగ్రెస్ వైపు నుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల బలం కేవలం 28 మాత్రమే. అధికారంలోకి రావాలంటే ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు కావాలి. ప్రభుత్వాన్ని పడగొట్టడం కాదు కాదా.. కనీసం అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సరిపోయేంత బలం కూడా లేదనేది నిష్టుర సత్యం. కానీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాత్రం ఈ వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొట్టమొదటి సారి డబ్బుల అంశం తెరపైకి రావడం కొత్త దుమారంగా మారింది.

# తెలుగు ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పిన పూజా హెగ్డే



ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత తెలుగులో అంతగా అవకాశాలని అందిపుచ్చుకోలేక పోయింది. దాదాపు స్టార్ హీరోలందరితో కలిసి నటించిన పూజా హెగ్డేకి ఇటీవలి కాలంలో టాలీవుడ్ ఆఫర్సే లేవు. పూజా తెలుగులో సినిమా చేయక మూడేళ్లు అవుతుంది. పూజా హెగ్డేకి డీజే దువ్వాడ జగన్నాథం సినిమా మంచి గుర్తింపు తీసుకు రాగా, ఆ తర్వాత అల వైకుంఠపురములో అద్భుతంగా నటించి బుట్టబొమ్మగా అందరి మనసులలో నిలిచింది. పూజా నటించిన అరవిందస మేత వీరరాఘవ, మహర్షి లాంటి చిత్రాలు హిట్స్ కావడంతో పూజా టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా మారింది. అయితే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తర్వాత పూజా హెగ్డేకి ఒక్క హిట్ రాలేదు. రాధే శ్యామ్, ఆచార్య నిరాశ పరచగా డబ్బింగ్ మూవీ బీస్ట్ తో పాటు హిందీ సినిమాలు సర్కస్, కిసీకా భాయ్ కిసీకా జాన్, దేవా సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో ఇప్పుడు మే 1న రిలీజ్ కాబోతున్న సూర్య రెట్రో సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. పూజా రెట్రో చిత్రంతో పాటు విజయ్‌తో జన నాయగన్ చిత్రంలో నటిస్తుంది. -కాంచన 4 లోనూ నటిస్తుంది. మరోవైపు - కూలీలో స్పెషల్ సాంగ్ చేసింది. అలాగే ఓ హిందీ మూవీలో కూడా నటిస్తుంది. ఇప్పుడు పూజా చేతిలో చాలానే సినిమాలు ఉన్నాయి. అయితే మే 1 రిలీజ్ కాబోతున్న రెట్రో మీద చాలా ఆశలు పెట్టేసుకుంది. ఈ సందర్భంగా టీమ్ లో అందరికంటే ముందుగా తెలుగు ప్రమోషన్లు మొదలుపెట్టింది బుట్టబొమ్మ. ఈ క్రమంలో పూజా హెగ్డేకి టాలీవుడ్‌లో ఎప్పుడు సినిమా చేయబోతున్నారన్న ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా అల వైకుంఠపురములో సినిమాలో చెప్పినట్లుగా నేను గ్యాప్ తీసుకోలేదు.. వచ్చింది. నేను ఏదైనా డిఫరెంట్ గా, కొత్తగా చేయాలని అనుకుంటున్నా. చాలా కథలు విన్నాను కానీ.. ఇప్పటివరకూ నాకు ఏదీ అంతగా కనెక్ట్ కాలేదు. ఈసారి నేను చేసే సినిమా తప్పకుండా బాగుండాలని, వైవిధ్యంగా ఉండాలని అనుకుంటున్నాను అని పేర్కొంది. అయితే త్వరలో పూజా ప్రేమ కథా చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించనుంది. తెలుగు ప్రేక్షకులు తనను ఎంతో ఆదరించారని, హైదరాబాద్ ని సొంత ఇల్లులా ఫీలవుతానని కూడా చెప్పుకొచ్చింది. మూడేళ్ల తర్వాత పూజా తెలుగు ప్రేక్షకులని పలకరించనుందని తెలిసి ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు.


# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి మరో కథానాయిక పేరు వినిపిస్తుంది. ఈ మూవీలో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రాధికా విజయ్‌కి జోడిగా నటిస్తుందా లేదా విలన్ పాత్రలో నటిస్తుందా తెలియాల్సి ఉంది. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం. 2012లో ధోని చిత్రంతో తమిళంలోకి అడుగుపెట్టిన రాధికా ఆప్టే ఆ తర్వాత కబాలి, బాలకృష్ణ లెజెండ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.





# 'స్పిరిట్' సెట్స్‌లోకి ప్రభాస్ అడుగుపెట్టేది అప్పుడే.!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది ఈ చిత్రం అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు.

# శ్రీలీలతో స్టెప్పులు.. అతని జన్మ ధన్యమైందంటున్న నెటిజన్స్!



టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తోన్న హీరోయిన్ శ్రీలీల. ఇటీవల నితిన్ సరసన రాబిన్‌హుడ్ చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో రాణించలేకపోయింది. అయితే శ్రీలీల ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజతో రెండోసారి జతకట్టింది. మాస్ జాతర పేరుతో వస్తోన్న మూవీలో హీరోయిన్‌గా కనిపించనుంది. గతంలో ధమాకా చిత్రంలో రవితేజ సరసన శ్రీలీల నటించిన సంగతి తెలిసిందే. అయితే శ్రీలీల డ్యాన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పుష్ప-2 కిస్సిక్ సాంగ్‌తో అభిమానులను ఓ ఊపు ఊపేసింది. హీరోలతో పోటీ పడి మరి తన స్టెప్పులతో అదరగొడుతుంది. శ్రీలీలతో డ్యాన్స్ చేయడమంటే మామూలు ఎనర్జీ సరిపోదు అనేలా స్టెప్పులతో ఆలరిస్తుంది. అలా సరదాగా స్టెప్పులతో అదరగొట్టిన ఈ ముద్దుగుమ్మ డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ?అదేంటో చూసేయండి. అయితే తాను సరదాగా డ్యాన్స్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఓ ఈవెంట్‌కు వెళ్లిన ముద్దుగుమ్మ బయటికి వస్తున్న సమయంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డ్‌తో ఓ బాలీవుడ్ పాటకు కాలు కదిపింది. దీనికి సంబంధించిన వీడియోను ఓ నెటిజన్స్ ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. శ్రీలీలతో డ్యాన్స్ చేయడం అతని జీవితంలో మరిచిపోలేడని రాసుకొచ్చింది. ఈ క్షణాలు అతని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాడని పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. ఇక శ్రీలీల సినీ కెరీర్ విషయానికొస్తే.. కన్నడ చిత్రం కిస్ (2019)తో శ్రీలీల మరపురాని అరంగేట్రం చేసింది. పెళ్లి సందడి (2021)లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల.. భగవంత్ కేసరి (2023), స్కంద (2023), ఆదికేశవ (2023), గుంటూరు కారం (2024) చిత్రాల జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తోంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com